# <u>పత్రికా ప్రకటన</u>

తేది.09.09.2017.

## మెగా లోక్‌అదాలత్‌లో రాజీ ద్వారా 892 కేసులు పరిష్కారం

విజయవాడ కమీషనరేట్ పరిధిలో వేరు వేరు సంఘటనలు, వివిధ కారణాలకు సంబంధించి నమోదైన సివిల్ మరియు పరిష్కారానికి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు చట్టపరంగా త్వరితగతిన రాజీ కుదుర్చుకునేందుకు ది.09.09.2017న మెగా లోక్‌అదాలత్ నిర్వహించడం జరిగింది.

విజయవాడ సివిల్ కోర్టు, గన్నవరం మరియు ఉయ్యూరు నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి 7 బెంచ్‌లను ఏర్పాటు చేయగా 892 కేసులను క్షుణ్ణంగా పరిశీలించి, విచారించిన అనంతరం ఇరు వర్గాల అంగీకారం మేరకు లోక్‌అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా పరిష్కరించడం జరిగింది.

మెగాలోక్ అదాలత్‌లో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు పాల్గొని ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందించి దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది.

మెగా లోక్‌అదాలత్‌లో వివిధ బెంచ్‌ల మేజిస్ట్రేట్‌లు, లోక్ అదాలత్ మెంబర్లు, పోలీస్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --